# కలసివచ్చిన అదృష్టం

రచన: శ్రీ కలగర్ల నీలకంఠేశ్వరరావు

"మైడియర్ ఫ్రెండ్స్, ఈ దేశంగురించి ఎందరో మహానుభావులు తమ ప్రాణాల నర్పించారు. ఎందరో చిరంజీవులు తమ లేతగుండెల్ని బ్రిటీష్‌వారి తుపాకుల కర్పించారు. శాంతి దూతయైన మహాత్మా గాంధీ తన దేహాన్ని పోలీసుల లాఠీ దెబ్బలకర్పించి మన దేశాన్ని మనకిప్పించేరు. బగవత్ స్వరూపులైన భగవత్‌సింగ్ ఈ దేశంగురించి పోరాడి బ్రిటీష్ వారిచే మృతికాబడి, బూడిద కాబడ్డారు. ఇదంతా ఆనాటిగాథ. ఈనాడు మన దేశం ఘోరమైన విపత్తులో చిక్కుకున్నది. దుష్టులైన చైనావారు దురాశాపీడితులై మన సరిహద్దులను దాటివచ్చి మన దేశాన్ని కబళించ ప్రయత్నించుచున్నారు, కావున మన మందరం నడుంకట్టి దేశాన్ని రక్షించాలి. ఇట్లు చేసిన వేలాది వీరాబిమన్యులు, కోట్లకొలది ఖడ్గాలకు నిలువ తయారై మన దేశమునకు ఉక్కు కవచము వలె కాపాడగలరు. కావున ఈ కాలేజీ విద్యార్థులందరూ సైనిక శిక్షణలో చేరి తమను తామే రక్షించుకొనుట గాక దేశాన్ని గూడ రక్షించవలెనని ప్రార్థిస్తున్నాను."

గంబీరంగా ఉపన్యాస మిచ్చి స్టేజీదిగి వస్తున్న అశోక్‌ను చూచి ఆనాడు వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన సుందరరామయ్యగారు ప్రిన్సిపలు గారితో "ప్రిన్సిపల్‌గారు ఎవరీ చిరంజీవి?" అని అడిగేరు

"అతని పేరు అశోక్. ఒక అనాథుడు. కానీ క్లాసులో అతనిదే ఫస్టు." అని జావాబు చెప్పేరు.

వార్షికోత్సవ కార్యక్రమంలో గెలుపొందిన వారికి ఆనాడు బహుమతులు పంచిపెట్టేరు. అన్నింటిలో అశోక్ గెలుపొందేడు.

తరువాత సుందరరామయ్యగారు ప్రిన్సిపలుగారిని చాటుగాపిలచి "ఆ అశోక్ అనే అబ్బాయిని మా ఇంటికి ఒక సారిపంపండి. ఆతనితో మాట్లాడాలి." అని చెప్పి తన కారులో వెళ్ళిపోయేరు.

ప్రిన్సిపలుగారు అశోక్‌ను పిలచి "అశోక్ ఇదిగో ఈ అడ్రస్ వున్న ఇంటికి వెళ్లు. ఈయన నీతో మాట్లాడాలన్నారు" అన్నారు.

"అయనెవరుసార్?" అని అడిగేడు అశోక్ ఈవేళ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారే అయన అని చెప్పి వెళ్లిపోయేరు ప్రిన్సిపలుగారు.

అశోక్ ఆశ్చర్యంతో 'తననెందుకు రమ్మన్నారా?' అనుకుంటూ నడచి వెళ్లిపోయేడు.

అదొక పెద్ద భవంతి. ఇంటిముందర చాలా రకాల పువ్వుల చెట్లు వున్నాయి. అశోక్ లోపలికెళ్ళి ముందు హాలులోకి అడుగు

పెట్టేడు. హాలుమధ్యన ఒక టేబుల్ చుట్టూ నాలుగు కుర్చీలువున్నాయి, ఒక కుర్చీలో కూర్చొని సుందరరామయ్యగారు పేపరు చదువుతున్నారు. వారిని చూసి అశోక్ ''నమస్కారమండి'' అన్నాడు.

సుందరరామయ్యగారు తలెత్తిచూచి ''రా నాయనా వచ్చి ఈకుర్చీలోకూర్చో'' అన్నారు. అశోక్ తల వంచుకొని నెమ్మదిగా కుర్చీలో కూర్చొన్నాడు.

''వెంకయ్యా కాఫీరెండు పట్రా'' అని కేకపెట్టేరు సుందరరామయ్యగారు.

''ఇప్పడెందుకులెండి. మీరునన్ను రమ్మ న్నారటగా'' అన్నాడు అశోక్.

''ముందు కాఫీత్రాగనీ నాయనా తరువాత మాట్లాడుదాం'' అని చెప్పి నౌకరు తెచ్చిన రెండు కప్పులనూ తనొకటి పుచ్చుకొని, అశోక్‌కి ఒకటిచ్చేరు. ఇద్దరూ మెల్లగా కాఫీ త్రాగడం పూర్తి చేసేరు.

''చూడు నాయనా మీనాన్నగారి పేరేమిటి'' అనిఅడిగేరు సుందరరామయ్యగారు.

ఆ మాటవినగానే అశోక్ కళ్ళలో నీరు గిరున తిరిగింది. అది చూసి సుందరరామయ్యగారు ''లేదునాయనా నీకంత కష్టంగా వుంటే చెప్పకులే'' అన్నారు.

అశోక్ లేచి వారి చేతులు పట్టుకుని ''ఎంత మాటన్నారు. నాకేంకష్టం లేదు. నాథకంతా చెపుతాను వినండి'' అంటూ ప్రారంభించెడు అశోక్.

'నా కన్న తండ్రి ఎవరో తెలియదుగానీ నన్ను పెంచిపెద్దజేసిన తండ్రి నాకు తెలుసు. అతనిపేరు సుబ్బయ్య అంటారు. నన్ను పెద్ద చేసి తను కష్టించి పనిచేసి నన్ను మెట్రిక్ దాకా చదువు చెప్పించేరు. రెండేళ్ళ క్రితమే ఆయన చనిపోయేరు. చనిపోయే ముందు ఆయన నన్ను పిలచి 'నాయనా ఇన్నాళ్ళు నీకు నేనే కన్నతండ్రినని భ్రమపడ్డావు. కానీ నిన్ను కనిన తండ్రి వున్నాడునాయనా. 16ఏళ్ళ క్రిందట రామాపురం గ్రామంలో సుందరరామయ్య అనే గుమస్తా వుండేవారు నాయనా. ఆయనకు పెళ్ళిఅయి ఒక సంవత్సరంతరువాత నువ్వు వారికి పుట్టేవు. నువ్వు పుట్టిన నెల రోజులలోనే ఆయన భార్య చనిపోయింది. ఆమె మీది మమకారంకొద్దీ మళ్ళీ ఆయన పెళ్ళి చేసుకోలేదు. ఒకనాడు ప్రక్క గ్రామంలో తిరునాళ్ళు జరిగేయి, అప్పటికి నేను వారింట్లో పనిమనిషిగా ఉండేవాడిని. ఆయనా, నిన్నెత్తుకొని నేను తిరునాళ్ళు చూస్తుండగా ఒక మనిషి మీ నాన్నగారి వద్దకు వచ్చి బాబు మీ గ్రామంనుంచి ఒకాయనవచ్చి మిమ్మల్నెందుకోరమ్మంటున్నాడు, అని చెప్పేడు. మీనాన్న నాతో 'సుబ్బయ్యా పిల్లవాడిని ఆడిస్తు నువ్విక్కడే వుండు' అని వారు అ వచ్చిని మనిషితో కలసి వెళ్ళిపోయేరు, అలా ఒకగంటగడచినా వారురాలేదు ఆదినమంతా అక్కడేవుండి ఎదురుచూసినా వారు రాలేదు, గ్రామంలోకివెళ్ళి బోగట్టా చేస్తే తిరునాళ్ళు జరిగి నప్పటినుంచి రాలేదు అని విన్నాను. నాకు భయంపుట్టుకు వచ్చింది. ఈ పసికందు నా కప్పగించి వారెటు వెళ్ళి పోయేరోనని అనుకున్నాను, ఒక నెల రోజులు


ఎదురుచూసినా వారిజాడ తెలియలేదు. అప్పటినుంచి ఇప్పటివరకు నీకు నేనే తండ్రిగా వుండి పెద్దచేసేను, ఇక నేను వెళ్ళిపోతున్నాను అదృష్టంవుంటే నీ తండ్రిని కలుసుకోనాయనా అని చెప్పి ఆయన కన్నుమూసేరు అంటూ చెప్పటం ముగించేడు అశోక్.

'అశోక్! హాలు ప్రతిధ్వనించేలాగ అరిచేరు సుందరామయ్యగారు. 'నేనే నాయనా నీ తండ్రి సుందరామయ్యను.' అని అన్నారు, 'మీరా? నా తండ్రి' అంటూ ఆశ్చర్యంతో అడిగేడు అశోక్.

'అవునునాయనా నేనే ఆనాడు తిరునాళ్లలో

Grams: "MONOBLOCK" Phone: 3472

**SRI LAKSHMI FOUNDRY,**
**PATEL ROAD .... COIMBATORE.**




**శ్రీలక్ష్మి ఫౌండ్రి**
పటేల్ రోడ్..........కోయంబత్తూరు

Manufacturing: 3/4 H.P. to 20 H.P. — 3 Phase Motors 960, 1450 & 2890 R.P.M.
2 H.P. to 20 H.P. — 3 Phase Monoblock Sets.
1/2 H.P. to 2 H.P. — Single Phase Motors.

Branch: 296, Lingi Chetty Street, Madras-1,
Sole Agents for Erstwhile Hyderabad & Maharashtra state:
M/s. Vijai Agencies, Giriraj Lane, Bank Street, Hyderabad-1.

నేను కొత్తగా వచ్చిన మనిషితో కొంతదూరం అలాగ వెళ్ళిన తరువాత ఆ మనిషి ఒక జనశూన్యమైన ఒక ప్రదేశానికి తీసుకొనివచ్చి మీరు ఇక్కడే వుండండి. మీ గ్రామంనుంచి వచ్చిన మనిషిని తీసుకొనివస్తాను.' అంటూ వెళ్ళిపోయేడు. నేను అక్కడ తిరుగుతుండగా కొంతదూరంలో ఒక మూటలాటది కన బడ్డాది. నేనుఅక్కడకు వెళ్ళి ఆమూటను ఎత్తి చూదామను కొనేసరికి అది చాలా బరువుగా తోచింది. ఆమూటలో ఏముందో చూదామని విప్పిచూసేను. నా కళ్ళు చీకట్లు కమ్మాయి. నా కాళ్ళూ చేతులు వణికిపోయేయి. ఆ మూటలో ఒక స్త్రీ శవం వుంది. ఆ శవం వంటినిండా బంగారు నగలున్నాయి. ఇంతలో చాలామంది జనం అక్కడికి వచ్చేరు. ఇంకేముంది నేనొక హంతకునిగా భావింపబడ్డాను. నన్ను పోలీసులు న్యాయస్థానానికీడ్చేరు. పన్నెండేళ్లు కారాగార శిక్ష వేశారు. ఎనిమిదేళ్ళు నిన్నూ, సుబ్బయ్యని తలుచుకొని దుఃఖిస్తూ జైలుగోడల మధ్యగడిపేను. నా మంచి స్వభావంచూసి నాకు నాలుగేళ్లు శిక్ష రద్దుచేసేరు. జైలునుంచి వచ్చిన కొన్ని రోజులకు నాకు లాటరీవచ్చి లక్షా ఏభై వేల రూ॥ వచ్చేయి. ఆడబ్బుతో ఒక వ్యాపారంలో పెట్టుబడి పెట్టేను. నాకు అదృష్టం వుండడం వల్ల ఆ వ్యాపారంలో పెద్ద లాభంవచ్చి నేను లక్షాదికారినైపోయాను. ఇంత ఐశ్వర్యం వున్నా విశ్వాశపాత్రుడైన నౌకరూ, కన్నకొడుకువైన నీవూ లేక పోవడంవల్ల, నేను చింతిస్తూ ఈ నాటివరకు కాలం గడిపేను. ఇక ఏచింతా లేదు నాయనా నా అదృష్టం కలసి వచ్చింది. ఈనాటికి నాకొడుకును చూడ గలిగేను, అంటూ ఆనందంతో అశోక్ దగ్గరకు వచ్చేరు.

'నాన్నా' అంటూ తండ్రిని ఆలింగనం చేసుకున్నాడు అశోకు.

వారి ఆనందం చూసి గోడ గడియారం టంగుటంగున పన్నెండు గంటలు కొట్టింది.

